ANN తెలుగు

Follow: @ANNTELUGU

REGISTERED NUMBER: APTEL/2003/09316

09-07-2025

# మహా పత్రిక

తిరుపతి, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 216 పేజీలు-04 వెల-రూ.6

PUBLISHED FROM TIRUPATI | HYDERABAD బుధవారం WWW.EPAPER.MAHAADAILY.COM



## వైఎస్ఆర్ పేరుతో వ్యవసాయ అవార్డులు

*జయంతి వేడుకల్లో పీసీసీ చీఫ్ మహేష్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, పొన్నం*

హైదరాబాద్, మహా : దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుగా అభ్యుదయ రైతులకు అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. అందులో భాగంగా వైఎస్ఆర్ పేరు మీద ఒక ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి దాని ద్వారా కార్యక్రమాలను నిర్వహించాలనే ఆలోచన చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా బంజారాహిల్స్ వద్ద కాంగ్రెస్ నేతలు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, రుద్రరాజు, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. వచ్చే వర్ధంతి కల్లా ఒక కార్యక్రమాన్ని రూపకల్పన చేసి వ్యవసాయ రంగంలో నిష్ణాతులైన వారిని, వ్యవసాయంపై రీసెర్చ్ చేస్తున్న వారిని, ఈ ప్రాంత అభివృద్ధికి వ్యవసాయ రంగానికి దోహదపడుతున్న వారిని గుర్తించి వైఎస్ఆర్ పేరుమీద అవార్డులు ఇవ్వాలని ఆలోచన చేస్తున్నామని చెప్పారు.


**టాప్ న్యూస్**



### నువ్వు నిజంగా డమ్మీవి కాకపోతే.. ఆ పని చేయి..

- బీజేపీ చీఫ్‌కు రాజాసింగ్ సవాల్

02



### సీఎంను గోకుడెందుకు.. తన్నించుకోవడమెందుకు?

- కేటీఆర్ పై జగ్గారెడ్డి సంచలన కామెంట్స్
- కేటీఆర్ కవిత దెబ్బలకు తట్టుకోలేకపోతున్నారు
- నోరుతెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నాడు

02



### జూనియర్ ఎన్టీఆర్ పై హృతిక్ ప్రశంసలు

- మీతో కలిసి నటించడం గౌరవంగా భావిస్తున్నాను
- సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్ట్
- పూర్తయిన భారీ యాక్షన్ చిత్రం 'వార్ 2' షూటింగ్

02



### ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ

- కేంద్రమంత్రులతో వరుస భేటీలు
- జేపీ నడ్డా, పీయూష్ గోయల్ లకు వినతులు


వివరాలు 3లో




### బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ కసరత్తు

42 శాతానికి పెంచుతూ జీవో ఇచ్చే యోచన


వివరాలు 2లో



### వైఎస్సార్ విజనరీ లీడర్

**రాహుల్ గాంధీ**

**ఢిల్లీ, మహా :** దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి పురస్కరించుకుని ఏఐసీసీ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు నివాళులర్పించారు. ఈ మేరకు వైఎస్సార్‌పై రాహుల్ గాంధీ ప్రశంసలు కురిపించారు. 'వైఎస్సార్ విజనరీ లీడర్. ఏపీ ప్రజల సంక్షేమ కోసం తన జీవితాన్ని అంకింతం చేశారు. నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించి చిరస్థాయిగా నిలిచిపోయారు' అని కొనియాడారు.



### వేం నరేందర్ రెడ్డికి తప్పిన ప్రమాదం

- ఆయన ప్రయాణిస్తున్న కారులో చెలరేగిన మంటలు
- పాక్షికంగా సీఎం సలహాదారుడి ఇన్నోవా వాహనం దగ్ధం

వివరాలు 2లో

## సవాళ్ల సవారీ




### ప్రెస్ క్లబ్‌లో కేటీఆర్ రచ్చ

చర్చకు మేం వచ్చినం.. సీఎం ఎక్కడ అంటూ కేటీఆర్ నినాదాలు

వివరాలు 2లో





### అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

దమ్ముంటే అసెంబ్లీకి మీ అయ్యను తీస్కొని రా

ప్రతిపక్ష నేత నువ్వా.. మీ అయ్యనా?

**నువ్వు ఆఫ్టరాల్ ఎమ్మెల్యే : సీఎల్పీలో అద్దంకి ఫైర్**

హరీశ్ రావు మా సీఎం వెంట్రుక కూడా పీకలేవు: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

# నాతో పెట్టుకుంటే నాశనమైపోతవ్

## నా కన్నీళ్ళతో నువ్వేం బాగుపడతవు రా

### సొంత చెల్లినే ఓర్వలేదు.. నన్నెట్ల ఓరుస్తవ్

కేటీఆర్ పై తీవ్రస్థాయిలో భగ్గుమన్న సీతక్క

నాకు కుల బలం లేదు.. ధన బలం లేదు.. నేను సింగిల్

ములుగు నియోజకవర్గ ప్రజలే నాకు అండ.. సమ్మక్క దయ



**ములుగు, మహా :** నాతో పెట్టుకుంటే నాశనమైపోతవ్ కేటీఆర్. నా కన్నీళ్ళతో నువ్వేం బాగుపడతవురా. పెట్టుకుంటే సమ ఉజ్జీలతో పెట్టుకో. ఆదివాసీ బిడ్డతో పెట్టుకుని ఏం సాధిస్తవ్. సొంత చెల్లినే ఓరుస్తలేవు. ఇంగ నన్నేం ఓరుస్తవ్ అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. మంగళవారం ఆమె ములుగు కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మీ చెల్లి నీ మీద దుమ్మెత్తి పోస్తుంది.. ఆమె సంగతి ఏందో చూడు కేటీఆర్ . చిల్లర రాజకీయాలు మానండి.. నాతో పెట్టుకుంటే నీకు వచ్చేది ఏం లేదు. నీలాగా నాకు కుల బలం లేదు.. ధన బలం లేదు. అహంకారం లేదు.. నాకెవరూ లేరు. ఉన్న అన్న కూడా ఉద్యమంలో చనిపోయారు.. నేను సింగిల్ అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నువ్వు నిర్వహించిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు నేను మంత్రయితే కేటీఆర్ తట్టుకోవట్లేదని విమర్శించారు.

మిగతా 2లో

# 15లోగా కొత్త డీసీసీలు

## ఈ నెల చివరి వరకు అన్ని కమిటీలు పూర్తి చేస్తాం

- జూబ్లిహిల్స్ లో గెలుపు మాదే.. ఆపరేషన్ ఆకర్ష్ ఇంకా లైవ్ లోనే ఉంది
- 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలకు వెళ్తాం
- కేటీఆర్‌ది నేను స్పందించే అంతా స్థాయి కాదు
- మీడియా చిట్ చాట్‌లో మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్, మహా:** ఈ నెల 15 తేదీలోగా కొత్త డీసీసీ కమిటీలు వస్తాయని, డీసీసీల ఎన్నిక కోసమే సీనియర్ ఇన్చార్జిలను ఏర్పాటు చేసినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడుతూ.. తాను స్పందించే అంత స్థాయి కేటీఆర్ ది కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల సమస్యలపై మాట్లాడాలి అంటే అసెంబ్లీ ఉంది కదా అని అన్నారు. అసెంబ్లీలో ప్రతి పక్షాలకే ఎక్కువ సమయం ఇచ్చామన్నారు.

మిగతా 2లో



### రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలకు..

తమ ప్రభుత్వం యూరియా సప్లై పెంచిందని మహేష్ గౌడ్ అన్నారు. కానీ, బీఆర్ఎస్ యూరియా కరువు అంటూ అబద్ధాలు చెబుతోందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలకు వెళ్లాలన్నది తమ ఆలోచన అని చెప్పారు. ఇందుకు సంబంధించి న్యాయ నిపుణులతో చర్చలు జరుపుతున్నామన్నారు. అనిరుద్ రెడ్డి అంశంపై మల్లు రవి విచారణ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఎక్కువ అని.. అందుకే నిరసనలు చేస్తున్నారన్నారు. ఆపరేషన్ ఆకర్ష్ ఇంకా లైవ్ లోనే ఉందన్నారు. త్వరలో మహిళల సీట్లతో పాటు అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయన్నారు. మంత్రి పదవుల అంశం తన పరిధిలో లేదన్నారు.



## భద్రాచలం ఆలయ ఈవోపై దాడి

### కబ్జాదారులకు మంత్రి కొండా సురేఖ హెచ్చరిక

దేవాలయ భూములు కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతాం

జోక్యం చేసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబుకు మంత్రి విజ్ఞప్తి


**హైదరాబాద్, మహా :** భద్రాచల రామాలయం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. దేవాలయ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మిగతా 2లో

# మానుకోటకు.. కదిలొచ్చిన సర్కార్

## డిప్యూటీ సీఎం భట్టితో సహా ఆరుగురు మంత్రులు

- ఒకేసారి రూ.వందకోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- భట్టి, పొంగులేటి, కోమటిరెడ్డి, తుమ్మల, సీతక్క, కొండా సురేఖ హాజరు
- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్ ఆధ్వర్యంలో భారీ కార్యక్రమం
- అభివృద్ధికి బీఆర్ఎస్ అడ్డుపడుతోంది: మహబూబాబాద్ లో భట్టి




**మహబూబాబాద్, మహా:**

మానుకోటకు కేబినెటే తరలివచ్చిందా అన్నట్లుగా.. ఏకంగా ఆరుగురు మంత్రులు అభివృద్ధి మంత్రంతో కదిలివచ్చారు. రూ. వందకోట్లకు పైగా విలువైన పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ తో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్ తదితరులు హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్ పట్టుదలతో ఈ భారీ కార్యక్రమం కన్నులపండుగగా జరిగింది.

**బీఆర్ఎస్ చౌకబారు రాజకీయం- భట్టి విక్రమార్క ఫైర్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, 18 నెలలు కాలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నాడు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలోని పర్వతగిరి, సోమ్లా తండలో పలు అభివృద్ధి కార్యక్రమాలను డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన చేశారు.

మిగతా 2లో

## మళ్ళీ తెరపై స్మృతి ఇరానీ

పాలిటిక్స్ లో సంచలనాలకు కేరాఫ్

02




నువ్వు నిజంగా డమ్మీవి కాకపోతే..

## ఆ పని చేయి..

**బీజేపీ చీఫ్ కు రాజాసింగ్ సవాల్**

**హైదరాబాద్, మహా:** బీజేపీ తెలంగాణ చీఫ్ అధ్యక్షుడు రామచందర్ రావుకు ఎమ్మెల్యే రాజసింగ్ సవాల్ విసిరారు. రామచందర్ రావు తాను డమ్మీని కాదు.. మమ్మీనీ.. డాడీని అనే స్టేట్మెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. డమ్మీ కాదని నిరూపించుకునేందుకు రామచందర్ రావుకు మంచి అవకాశం దొరికిందన్నారు. ఓవైసీకి చెందిన ఫాతిమా కాలేజ్ పై లీగల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని ఆయనకు సూచించారు. లీగల్ టీమ్ తో హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. ఫాతిమా కాలేజీ కూల్చేందుకు కొట్లాడాలన్నారు. హైడ్రా వల్ల అనేక పేద కుటుంబాలు రోడ్ల పాలయ్యాయన్నారు. పేదలకు ఒక న్యాయం, ఫాతిమా కాలేజ్ కు మరో న్యాయమా? అని హైడ్రాను ప్రశ్నించారు. రంగనాథ్ కు ఫాతిమా కాలేజ్ ను కూల్చడానికి ధైర్యం చాలడం లేదా? అని ప్రశ్నించారు.



## వేం నరేందర్ రెడ్డికి తప్పిన ప్రమాదం

- **ఆయన ప్రయాణిస్తున్న కారులో చెలరేగిన మంటలు**
- **పాక్షికంగా సీఎం సలహాదారుడి ఇన్నోవా వాహనం దగ్ధం**

**హైదరాబాద్, మహా:** సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి పెను ప్రమాదం తప్పింది. మంగళవారం ఆయన ప్రయాణిస్తున్న కారులో ఉన్నట్టుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మహబూబాబాద్ నియోజవర్గ పర్యటనలో భాగంగా సొమ్లా తండాలో హెలిప్యాడ్ వద్దకు ఇన్నోవా క్రిస్టా కారులో వేం నరేందర్ రెడ్డి వెళ్తుండగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయనను సురక్షితంగా కారులోంచి బయటకు తీసుకొచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడున్న వారు ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేయగా.. సకాలంలో అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.



## జూనియర్ ఎన్టీఆర్ పై హృతిక్ రోషన్ ప్రశంసలు

- **మీతో కలిసి నటించడం గౌరవంగా భావిస్తున్నాను**
- **సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్ట్**
- **పూర్తయిన భారీ యాక్షన్ చిత్రం 'వార్ 2' షూటింగ్**

**మహా:** యావత్ సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారీ బడ్జెట్ యాక్షన్ చిత్రం 'వార్ 2' షూటింగ్ పూర్తయింది. ఈ విషయాన్ని బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా తన సహనటుడు జూనియర్ ఎన్టీఆర్‌పై ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. దాదాపు 149 రోజుల పాటు నిర్విరామంగా సాగిన ఈ సినిమా చిత్రీకరణ ఎట్టకేలకు ముగిసిందని హృతిక్ తన పోస్టులో తెలిపారు. "ఛేజింగ్‌లు, యాక్షన్, డ్యాన్స్, రక్తం, చెమట, గాయాలతో గడిచిన ఈ 149 రోజుల ప్రయాణం పూర్తయింది. ఈ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కింది" అని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా కోసం పనిచేయడం మిశ్రమ భావోద్వేగాలను మిగిల్చిందని అన్నారు. సహనటుల గురించి మాట్లాడుతూ, "జూనియర్ ఎన్టీఆర్ గారూ.. మీతో కలిసి పనిచేయడం, ఒక ప్రత్యేకమైన చిత్రాన్ని సృష్టించడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను" అని హృతిక్ వ్యాఖ్యానించారు.

# సీఎంను గోకుడెందుకు.. తన్నించుకోవడమెందుకు?

## కేటీఆర్ పై జగ్గారెడ్డి సంచలన కామెంట్స్

- కేటీఆర్ కవిత దెబ్బలకు తట్టుకోలేకపోతున్నారు
- నోరుతెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నాడు



**హైదరాబాద్, మహా:** మాకున్న రాజకీయ అనుభవం కేటీఆర్‌కు లేదని, మా అనుభవం ముందు ఆయన జీరో అని కాంగ్రెస్ సీనియర్ నేత, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ సీఎంను గోకడమెందుకు.. తన్నించుకోవడమేందుకు? అంటూ ఎద్దేవా చేశారు. ఐదేళ్లు పాలించమని మాకు ప్రజలు అవకాశం ఇచ్చారన్నారు. ప్రజా పాలన అందించాలన్నదే మా లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. మేమంతా ఎన్నో వ్యయప్రయాసలతో రాజకీయ నేతలమైతే కేటీఆర్ తన తండ్రి సీటిస్తే డైరెక్ట్ ఎమ్మెల్యే అయ్యారని కేటీఆర్ సర్పంచ్ గా గెలిచారా? జడ్పీటీసీగా గెలిచారా? అని ప్రశ్నించారు. కేటీఆర్ కు దక్కా ముక్కీలు ఎలా తెలుస్తాయన్నారు. అనుభవంతో కూడుకున్న రాజకీయం అన్నారు. కేటీఆర్ చిన్న పిల్లాడిలా మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డితో చర్చించే స్థాయి కేటీఆర్ కు లేదని ఆయన సీఎంను ప్రెస్ క్లబ్ కు చర్చలకు రమ్మని పిలవడం సరికాదన్నారు. కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నారని మమ్మల్ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదన్నారు. మీరు మాట్లాడేదాన్ని బట్టే మా స్పందన ఉంటుందని మీరు గాడిదలు అంటే పడేవారెవరూ లేరని హెచ్చరించారు. కాంగ్రెస్ ను విమర్శించే ముందు కేటీఆర్ బాగా స్టడీ చేయాలి. మమ్మల్ని ఒక మాట అంటే పది మాటలు కేటీఆర్ ను అంటాం. కేటీఆర్ సీఎంని తిట్టడం మానేస్తే మేము కూడా కౌంటర్లు బంద్ చేస్తామన్నారు. కేటీఆర్ కవిత దెబ్బలకు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. కేటీఆర్ నెలలో 20 రోజులు విదేశీ పర్యటనలకు వెళ్తున్నారని.. 18 నెలలు అధికారం లేకపోయేసరికి కేటీఆర్ ఒడ్డున పడ్డ చేపలా కొట్టుకుంటున్నారని జగ్గారెడ్డి ఎద్దేవా చేశారు.

# బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ కసరత్తు


## 42 శాతానికి పెంచుతూ జీవో ఇచ్చే యోచన




**హైదరాబాద్, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని భావిస్తోన్న అధికార కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రత్యేక జీవో జారీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటి వరకు ఉన్న బీసీ రిజర్వేషన్ల పై ఇచ్చిన ఉత్తర్వులను సవరించి వాటిని 42 శాతానికి పెంచుతూ కొత్తగా జీవో ఇవ్వాలని ఆలోచిస్తోంది. అయితే సుప్రీంకోర్టు తీర్పు మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటద్దనే నిబంధన ఉంది. ఇందులో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు పోగా.. మిగిలిన శాతాన్ని బీసీలకు కేటాయించేలా గతంలో జీవోలు ఉన్నాయి. సుప్రీం నిబంధనతో పని లేకుండా...తాము బీసీల సామాజిక, ఆర్థిక సమాచారాన్నంతా సేకరించామని, కుల సర్వే నిర్వహించామని, తమ వద్ద ఉన్న సమాచారం (ఎంపిరికల్ డేటా) ఆధారంగా రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతున్నామని పేర్కొంటూ కొత్త జీవో జారీ చేసుకోవచ్చునని న్యాయనిపుణులు ప్రభుత్వానికి సూచించారని, దాని ప్రకారమే కొత్త జీవో ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోందని ప్రచారం సాగుతోంది. కుల సర్వే, డెడికేషన్ కమిషన్ ఏర్పాటు, దాని నివేదికలోని అంశాలను ప్రస్తావిస్తూ ఈ జీవోను జారీ చేయాలని సర్కారు యోచిస్తోంది. దీనిపై ఈ నెల 10న జరిగే క్యాబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. క్యాబినెట్‌లో ఆమోదం లభిస్తే.. అవసరమైన ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభిస్తుంది. అయితే ఈ జీవోను వ్యతిరేకిస్తూ ఎవరైనా న్యాయస్థానానికి వెళితే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలని భావిస్తోంది. మంగళవారం పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ కూడా రిజర్వేషన్లు పెంచే ఎన్నికలకు వెళ్ళాలని భావిస్తున్నట్లు తెలిపారు.

# మళ్ళీ తెరపై స్మృతి ఇరానీ

## పాలిటిక్స్ లో సంచలనాలకు కేరాఫ్



**మహా:** మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ మళ్లీ బుల్లితెరపై రీ ఎంట్రీ కి రెడీ అయ్యారు. ఒకప్పుడు స్టార్ ప్లస్‌లో ప్రసారమైన సూపర్ హిట్ సీరియల్ 'క్యుంకీ సాస్ భీ కభీ బహు థీ' సీక్వెల్ వెర్షన్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సీరియల్ లో 'తులసి విరాణి' పాత్రను తిరిగి ఆమెనే చేయమని మేకర్స్ సంప్రదించగా.. స్మృతి ఇరానీ అంగీకరించారు. ఊహాగానాలను పటాపంచలు చేస్తూ సీరియల్ ప్రోమో కూడా విడుదల చేశారు. ప్రోమోలో సాంప్రదాయ ఆభరణాలతో మెరూన్ చీర ధరించి స్మృతి ఆకట్టుకున్నారు . దాదాపు 17 ఏళ్ళ తర్వాత ఆమె మళ్ళీ బుల్లితెరపై కనిపించబోతున్నారు.

**ఎపిసోడ్ కు రూ.14 లక్షలు**

అయితే స్మృతి రీఎంట్రీ కోసం మేకర్స్ భారీ పారితోషికం చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. 2000లో ఈ సీరియల్లో మొదటిసారి ప్రసరమైనప్పుడు ఆమెకు ఎపిసోడ్‌కు రూ.1,800 చెల్లించారట. ఇప్పుడు ఎపిసోడ్‌కు రూ. 14 లక్షల పారితోషికం తీసుకుంటున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. 'క్యుంకి సాస్ భీ కబీ బహు థీ' సీరియల్ భారత టెలివిజన్ చరిత్రలో ఒక సంచలనం సృష్టించింది. దాదాపు 8 సంవత్సరాలు (2000 నుంచి 2008 వరకు) ప్రసారమైన ఈ సీరీయల్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. 2000 ఎపిసోడ్‌లకు పైగా సాగింది. ఒక కుటుంబ కథగా దేశవ్యాప్తంగా ప్రతి ఇంట్లోనూ భాగమైపోయింది. ఈ సీరియల్ ద్వారానే స్మృతి ఇరానీ జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. తులసి విరాణి పాత్ర ఆమెకు ఇంటింటికీ సుపరిచితం చేసింది. ఇప్పుడు ఈ సీరియల్ కి సీక్వెల్ వస్తుండడంతో ప్రేక్షకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనిని ప్రముఖ ప్రొడక్షన్ హౌస్ 'బాలాజీ టెలిఫిల్మ్స్' నిర్మించనుంది. తెలుగులో జైబోలో తెలంగాణ లో నటించిన స్మృతి ఇరానీ తెలంగాణ ప్రజలకు తన పాత్ర ద్వారా దగ్గరైంది.

## 15లోగా కొత్త డీసీసీలు



(మొదటిపేజీ తరువాయి)

ఏఐసీసీ అబ్జర్వర్లు త్వరలో రాష్ట్రానికి వస్తారన్నారు. ఈ నెల చివరి వరకు అన్ని కమిటీలు పూర్తి అవుతాయన్నారు. యూరియా కరువు అంటూ బీఆర్ఎస్ అబద్ధాలు చెబుతోందన్నారు.

**జూనియర్లకు ముందు అవకాశాలు**

రాజకీయాల్లో ఒక్కో సారి జూనియర్ లకు ముందు అవకాశాలు వస్తాయని మహేష్‌గౌడ్ అన్నారు. అయినా సీనియర్లను సైతం పార్టీలు గుర్తిస్తాయన్నారు. ఎక్కడ ఉప ఎన్నికలు వచ్చినా తాము సిద్ధమన్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో తాము గెలువబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. సర్వేల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. అక్కడ పదిమంది సమర్థులైన అభ్యర్థులున్నారని, వారిలో ఒకరిని ఎంపిక చేస్తామన్నారు.

# మానుకోటకు.. కదిలొచ్చిన సర్కార్



(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి ప్రారంభమైందన్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, గిరిజన ప్రాంతాలకు అధిక శాతం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి బీఆర్ఎస్ నేతలు అభివృద్ధికి, అడ్డుపడుతూ ముఖ్యమంత్రిపై స్థాయికి మించి, విమర్శలు చేస్తున్నారని భట్టి అన్నారు. బీఆర్ఎస్ నేతలు చౌకబారు మాటలు మానుకోవాలని హితవు పలికారు. ఇలాంటి నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేస్తూ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ధనసరి అనసూయ (సీతక్క), తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు నాగరాజు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో కల్తీ కల్లు కలకలం

## 15 మందికి తీవ్ర అస్వస్థత.. ఒకరి పరిస్థితి విషమం

### కూకట్‌పల్లిలోని హైదర్ నగర్‌లో ఘటన



**హైదరాబాద్, మహా:** కూకట్‌పల్లిలోని హైదర్ నగర్‌లో కల్తీ కల్లు తాగిన పలువురు ఆస్పత్రి పాలయ్యారు. స్థానికంగా ఉన్న కల్లు కాంపౌండ్స్‌లో మంగళవారం కల్లు తాగిన వాళ్లలో నలుగురు మహిళలు సహా 15 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విరేచనాలు, లో బీపీతో ఇబ్బంది పడిన వీళ్లకు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. సదరు హాస్పిటల్ సిబ్బంది కల్తీ కల్లు బాధితుల గురించి జీహెచ్ఎంసీ ఎంహెచ్‌వోకు సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే అక్కడకు చేరుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాధితులను పరామర్శించి, చికిత్స వివరాలను తెలుసుకున్నారు. బాలానగర్ డీసీపీ, కూకట్‌పల్లి ఏసీపీలు సైతం బాధితులను నుంచి వివరాలు సేకరించారు.



## భద్రాచలం ఆలయ ఈవోపై దాడి

(మొదటిపేజీ తరువాయి)

ఈవోలపై దాడులు చేయడం సరికాదని, ఇలాంటివి పునరావృతమైతే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏపీలోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాచలం దేవాలయ భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను అడ్డుకునేందుకు ఈవో రమాదేవి మంగళవారం తన సిబ్బందితో కలిసి వెళ్లారు. ఈ క్రమంలో అక్కడి గ్రామస్థులు కొందరు ఆమెపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్ర అస్వస్థతకు గురైన ఆమె స్పృహతప్పి పడిపోయారు. వెంటనే సిబ్బంది ఆమెను భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడే చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన రెండు రాష్ట్రాల మధ్య సున్నితమైన అంశం కావడంతో, మంత్రి కొండా సురేఖ వెంటనే స్పందించారు. ఈ సమస్య పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ చూపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా ఉన్న ఈ భూముల వివాదాన్ని పరిష్కరించి, ఆలయ ఆస్తులను కాపాడాలని కోరారు.

# నాతో పెట్టుకుంటే నాశనమైపోతవ్

(మొదటిపేజీ తరువాయి)



ఇంట్లో ఆడబిడ్డను కుట్రలు కుతంత్రాలతో వేధిస్తున్నావు.. అబద్ధపు ప్రచారంతో కేటీఆర్ నాశనమైపోతాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగులో ఇందిరమ్మ పాలన, ప్రజాస్వామ్య పాలన సాఫీగా సాగుతోందని, ఎలాంటి నిర్బంధాలు లేవని స్పష్టం చేశారు.

**కేటీఆర్ నువ్వు మనిషివైతే నిరూపిస్తావా?**

ములుగు అభివృద్ధిని అడ్డుకునేందుకు కేటీఆర్ కుట్రలు చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. పక్క నియోజకవర్గాల్లో చిత్తుగా ఓడిపోయి అక్కడ ఎవరు పట్టించుకోక ఇక్కడికి వచ్చి డ్రామాలు చేస్తున్నారు. కేటీఆర్ నిజంగా మనిషి అయితే పోలీసు రాజ్యం ములుగులో ఉందని నిరూపిస్తావా? అని ప్రశ్నించారు. లక్ష్మీదేవి పేట, చల్వాయి తో పాటు ఎన్నో గ్రామాల యువకుల మీద మీరు గతంలో కేసులు పెట్టి వేధించారు.. చర్చకు సిద్ధమా? అని సవాల్ చేశారు. మీకు రాజకీయ డ్రామాలు తప్ప.. బాధిత కుటుంబాలను ఆదుకునే సోయి లేదన్నారు. ములుగు నియోజకవర్గంలో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ పోలీస్ అధికారులు ఉన్నారని, వారి మనోస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రిని వ్యక్తిగతంగా దూషించే కేటీఆర్‌కు సంస్కారం లేదన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ములుగులో కనీసం వేయి ఇండ్లు కట్టించి ఇవ్వలేదు.. మీకు మాట్లాడే అర్హత ఉందా? అని నిలదీశారు.



## ప్రెస్ క్లబ్‌లో కేటీఆర్ రచ్చ

చర్చకు
మేం వచ్చినం..
సీఎం ఎక్కడ
అంటూ కేటీఆర్
నినాదాలు





## అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

దమ్ముంటే అసెంబ్లీకి
మీ అయ్యను తీస్కొని రా

ప్రతిపక్ష నేత నువ్వా.. మీ అయ్యనా?

**నువ్వు ఆఫ్టరాల్ ఎమ్మెల్యే : సీఎల్పీలో అద్దంకి ఫైర్**

హరీశ్ రావు మా సీఎం వెంట్రుక కూడా పీకలేవు: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

# సవాళ్ళ సవారీ

**హైదరాబాద్ - మహా :** బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య నెలకొన్న వివాదం . సవాళ్లు ప్రతిసవాళ్లతో రచ్చరచ్చగా మారింది. ఎల్బీ స్టేడియంలో జరిగిన మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్, రైతు భరోసా ఇచ్చి ఎంతో మేలు చేస్తున్నామని అవసరమైతే దీనిపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని కేసీఆర్ కు సవాల్ సిరారు. దీనిపై స్పందించిన కేటీఆర్ ఆ చర్చకు కేసీఆర్ అవసరం లేదని, సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో చర్చిద్దామని తానే వస్తానని అన్నారు. మంగళవారం ఉదయం 11. గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు వస్తున్నానని ప్రకటించి భారీగా కార్యకర్తలతో కలిసి వచ్చారు. సీఎం కోసం ప్రత్యేకంగా కుర్చీవేశామని, రావాలని నినాదాలు చేశారు. మరోవైపు దీనికి కౌంటర్ గా కాంగ్రెస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అసెంబ్లీకి చేరుకున్నారు. దమ్ముంటే శాసనసభకే చర్చకు రావాలంటూ సవాలు విసిరారు. కేటీఆర్ దమ్ముంటే మీ అయ్యను అసెంబ్లీకి వచ్చి చర్చ పెట్టమను అంటూ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తో పాటు ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డిలు ఫైరయ్యారు. ప్రతిపక్ష నాయకుడు మీ అయ్యను రమ్మంటే నువ్వెందుకు మధ్యలో వచ్చి చిల్లర మాటలు మాట్లాడుతున్నావంటూ ఫైర్ అయ్యారు.

# స్కోడా గ్రూప్‌లో బెంట్లీ

**న్యూఢిల్లీ:** భారత్‌లో స్కోడా ఆటో ఫోక్స్‌వ్యాగన్ ఇండియా (ఎస్‌ఏవీడబ్ల్యూఐపీఎల్) గొడుగు కిందికి మరో బ్రాండ్ వచ్చి చేరింది. బ్రిటన్‌కు చెందిన సూపర్ లగ్జరీ బ్రాండ్ బెంట్లీని ఆరో బ్రాండ్‌గా చేర్చుకున్నట్లు సంస్థ తెలిపింది. దీంతో ఇకపై బెంట్లీ వాహనాల దిగుమతులు, విక్రయం, సర్వీ సింగ్ మొదలైనవన్నీ ఎస్‌ఏవీడబ్ల్యూ ఐపీఎల్ చేపడుతుంది. జూలై 1 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. బెంట్లీ ఇండియా బ్రాండ్ డైరెక్టరుగా అబీ థామస్ నియమితులయ్యారు. భారత్‌లో పెరుగుతున్న అత్యంత సంపన్న వర్గాలకు(యూహెచ్‌ఎన్‌ఐ) ఈ డీల్‌తో ప్రయోజనం చేకూరుతుందని ఎస్‌ఏవీడబ్ల్యూఐపీఎల్ ఎండీ పీయుష్ ఆరోరా తెలిపారు.




# టాటా మోటార్స్ నుంచి మినీ ట్రక్‌లు.. ధర ఎంతంటే..




...లను ప్రవేశపెట్టింది. వీటి ధర రూ. 3.99 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. దాదాపు 750 కేజీల పేలోడ్ సామర్థ్యంతో, పెట్రోల్, బై-ఫ్యుయెల్, ఎలక్ట్రిక్ వేరియంట్లలో ఈ వాహనాలు లభిస్తాయని సంస్థ వైస్ ప్రెసిడెంట్ పినాకి హల్దార్ తెలిపారు. ఎలక్ట్రిక్ వెర్షన్ ఒకసారి చార్జ్ చేస్తే సుమారు 125 కి.మీ. నుంచి 155 కి.మీ. వరకు మైలేజి ఇస్తుందని పేర్కొన్నారు. మారుతున్న మార్కెట్ పరిస్థితుల నేపథ్యంలో తేలికపాటి వాణిజ్య వాహనాల పరిశ్రమ వృద్ధి ప్రస్తుతం ఒక మోస్తరుగానే ఉన్నప్పటికీ మధ్యకాలికం, దీర్ఘకాలికంగా మెరుగ్గా ఉంటుందని హల్దార్ చెప్పారు.

**క్యూ1లో జేఎల్‌ఆర్ అమ్మకాలు డౌన్**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జాగ్వార్ ల్యాండ్‌రోవర్ (జేఎల్‌ఆర్) హోల్‌సేల్, యూనిట్లకు పరిమితమయ్యాయి. తొలి త్రైమాసికంలో ఉత్తర అమెరికా, యూరప్, బ్రిటన్‌లో హోల్‌సేల్ అమ్మకాలు వరుసగా 12 శాతం, 14 శాతం, 25 శాతం తగ్గినట్లు జేఎల్‌ఆర్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇక రిటైల్ అమ్మకాలు 15 శాతం క్షీణించి 94,420 యూనిట్లుగా నమోదైనట్లు వివరించింది. సమస్యాత్మక పరిస్థితులు నెలకొన్న తరుణంలో అంచనాలకు అనుగుణంగానే అమ్మకాలు ఉన్నట్లు కంపెనీ పేర్కొంది. వారసత్వంగా వస్తున్న మోడల్స్‌ను క్రమంగా నిలిపివేసి కొత్త జాగ్వార్ మోడల్‌సను ప్రవేశపెట్టనుండటం, అమెరికాలో దిగుమతి సుంకాల వ్యవహారం కారణగా ఏప్రిల్‌లో ఎగుమతులు తాత్కాలికంగా నిలిచిపోవడం తదితర అంశాలు విక్రయాలు తగ్గడానికి కారణమని వివరించింది.




# రూ.100తో చోటాసిప్!

బజాజ్ ఫిన్‌సర్వ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ చోటాసిప్‌ను తీసుకువచ్చే ప్రణాళికతో ఉన్నట్టు ప్రకటించింది. ఇందులో సాధ్యా సాధ్యాలను అంచనా వేసిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని కంపెనీ ఎండీ గణేష్ మోహన్ తెలిపారు. ఈ దిశగా టెక్నాలజీ పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. చోటాసిప్ అన్నది ఆసక్తికరమైన చొరవగా గణేష్ మోహన్ పేర్కొన్నారు. తగినంత అధ్యయనం అనంతరం దీన్ని ప్రారంభించేందుకు ఆరు నెలల సమయం తీసుకుంటుందన్నారు. ఇన్వెస్టర్లు మ్యూచువల్ ఫండ్స్‌లో కనీసం రూ.100 నుంచి ఇన్వెస్ట్ చేసుకునేందుకు వీలుగా సెబీ ఈ ఏడాది ఆరంభంలో మైక్రోసిప్‌ను ఆవిష్కరించడం గమనార్హం. ఎస్‌బీఐ, కోటక్ మ్యూచువల్ ఫండ్స్ ఇప్పటికే రూ.100 సిప్‌ను అందిస్తున్నాయి. మిగిలిన మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో అయితే కనీసం రూ.500 నుంచి ఇన్వెస్ట్ చేసుకోవాల్సి ఉంటుంది.

# హైదరాబాద్‌లో ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రారంభం

గ్లోబల్ స్పోర్ట్స్, గేమింగ్ లీడర్‌గా ఉన్న ఎంటైన్ సంస్థకు చెందిన టెక్నాలజీ విభాగం ఐవీ అధికారికంగా ఎంటైన్ ఇండియాగా రీబ్రాండ్ అయి హైదరాబాద్‌లో డిజిటల్ ఇన్నోవేషన్ క్యాంపస్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. కొత్త హైదరాబాద్ క్యాంపస్ ఎంటైన్ అంతర్జాతీయ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారనుందని కంపెనీ పేర్కొంది. ఈ సంస్థలో పని చేసేందుకు హైబ్రిడ్ రోల్స్‌లో 3,400 మంది హైస్కిల్డ్ ప్రొఫెషనల్స్‌కు చోటు కల్పించేలా ఈ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్(జీసీసీ)ఫెసిలిటీని రూపొందించినట్లు సంస్థ తెలిపింది. ఎంటైన్ హైదరాబాద్ క్యాంపస్ ద్వారా గ్లోబల్ టెక్ సేవల్లో 85% పైగా సర్వీసులు అందించడానికి దీన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పింది. ఇందులో సేవలందించే అడ్వాన్స్‌డ్ డొమైన్‌లు కింది విధంగా ఉన్నాయి.

- **కృత్రిమ మేధ**
- **ప్లాట్ ఫాం ఇంజినీరింగ్**
- **రియల్ టైమ్ ట్రేడింగ్ సిస్టమ్స్**
- **గ్లోబల్ సస్టెయినబిలిటీ లక్ష్యాలకు అనుగుణంగా హైదరాబాద్ క్యాంపస్‌లోని సదుపాయాలు..**
- **స్మార్ట్ లైటింగ్ వ్యవస్థలు**
- **ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) ఛార్జింగ్ స్టేషన్లు**
- **పర్యావరణహిత నిర్మాణ సామగ్రి**

ఈ రీబ్రాండ్ వ్యూహాత్మక ప్రాముఖ్యతపై ఎంటైన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అంతిల్ అన్బగన్




మాట్లాడుతూ..'ఎంటైన్ ఇండియా ద్వారా హైదరాబాద్ నుంచి అంతర్జాతీయ సర్వీసులు అందించబోతున్నందుకు సంతోషంగా ఉంది. ఇంటరాక్టివ్ ఎంటర్‌టైన్‌మెంట్ భవిష్యత్తును ఇక్కడి నుంచి శక్తివంతం చేయడం గర్వంగా ఉంది' అన్నారు. ఎంటైన్ చీఫ్ ప్రొడక్ట్ అండ్ టెక్నాలజీ ఆఫీసర్ సాటీ బెన్స్ మాట్లాడుతూ..'తదుపరి తరం వినోద వేదికలను నిర్మించాలనే మా ఆశయానికి భారతదేశం కేంద్రబిందువుగా మారింది. హైదరాబాద్‌లో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయడం ఆ దిశగా కంపెనీ వేసిన సాహసోపేతమైన ముందడుగు' అని అన్నారు.

# పెన్షన్ పథకాలకు పీవోపీలుగా మ్యూచువల్ ఫండ్స్

**న్యూఢిల్లీ:** అస్సెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు (ఏఎంసీలు) లేదా వాటి సబ్సిడరీలు ఎన్‌పీఎస్ మాదిరి పెన్షన్ స్కీమ్‌లకు పాయింట్ ఆఫ్ ప్రెజెన్స్ (పీవోపీ) సేవలు అందించేందే దిశగా సెబీ కీలక ప్రతిపాదన చేసింది. అలాగే, ఏఎంసీలు తాము నిర్వహిస్తున్న ఫండ్స్‌కు సంబంధించి అంతర్జాతీయ డిస్ట్రిబ్యూటర్స్ లేదా అడ్వైజర్లుగానూ సేవలు అందించొచ్చన్న ప్రతిపాదన తీసుకొచ్చింది. ప్రస్తుతం ఏఎంసీలు, వాటి సబ్సిడరీలు తాము నిర్వహిస్తున్న ఫండ్స్‌కు సంబంధించి మాత్రమే నిర్వహణ, అడ్వైజరీ సేవలు అందించేందుకు అనుమతి ఉంది. ఏఎంసీల సబ్సిడరీలు పెన్షన్ ఫండ్ మేనేజర్లుగా రిజిస్టర్ చేసుకోవడం ద్వారా.. పీవోపీ సేవలను ఆఫర్ చేస్తూ పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్‌ఆర్‌డీఏ) నుంచి కొంత పరిహారం అందుకోవచ్చని సెబీ తన తాజా ప్రతిపాదనల్లో పేర్కొంది. అయితే, మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్ల ప్రయోజనాలకు విఘాతం కలగకుండా ఏఎంసీలు




చూడాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఇప్పటి వరకు ఏఎంసీల సబ్సిడరీలు పెన్షన్ ఫండ్‌కు డైరెక్ట్ ప్లాన్ రూపంలోనే పీవోపీలుగా పనిచేసేందుకు అనుమతి ఉంది. దీనివల్ల పెన్షన్ ఫండ్ అడ్వైజరీ సేవలపై వాటికి ఎలాంటి కమీషన్ లభించడం లేదు. దీంతో సెబీ కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ఇక అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు మ్యూచువల్ ఫండ్స్ సేవలతోపాటు ఇతర సేవలను సైతం ఏఎంసీలు ఆఫర్ చేసేందుకు సెబీ ప్రతిపాదించింది. వీటిపై ఈ నెల 28 వరకు ప్రజాభిప్రాయాలను సెబీ ఆహ్వానించింది.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL





# నోబెల్‌కు ట్రంప్ అర్హతలివే..: నెతన్యాహు

**వాషింగ్టన్ డీసీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతిని ఇవ్వాలంటూ ఆయన మద్దతుదారులు, నమ్మకస్తులైన చట్టసభ సభ్యులు చాలాకాలంగా కోరుతూ వస్తున్నారు. ఇందుకు అనుగుణంగా వారు తమ నామినేషన్లను కూడా సమర్పించారు. ఇదే సమయంలో ట్రంప్ తనకు ఈ ప్రతిష్టాత్మ అవార్డు అందకపోవడంపై విచారం వ్యక్తం చేస్తున్నారంటూ పలు వార్తలు కూడా వినిపించాయి.

తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నోబెల్ బహుమతి కమిటీకి అధ్యక్షుడు ట్రంప్‌ను నామినేట్ చేస్తూ ఒక లేఖ రాశారు. శాంతిని నెలకొల్పడంలో ట్రంప్ తన పాత్రను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఆయనను నామినేట్ చేస్తున్నట్లు నెతన్యాహు ఆ లేఖలో పేర్కొన్నారు. సోమవారం వైట్ హౌస్‌లో జరిగిన విందు కార్యక్రమంలో నెతన్యాహు తాను బహుమతి కమిటీకి పంపిన నామినేషన్ లేఖ కాపీని కూడా మీడియాకు అందజేశారు.

'అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే ఎన్నో ఘనమైన పురస్కారాలను, అవార్డులను అందుకున్నారు. ఇరు దేశాల మధ్య ఆయన శాంతిని నెలకొల్పారు. అందుకే నోబెల్ బహుమతి కమిటీకి ఆయనను నామినేట్ చేస్తూ లేఖ పంపాను. దీనిలో ఈ పురస్కారానికి అధ్యక్షుడు ట్రంప్ అర్హుడని తెలియజేశాను' అని నెతన్యాహు పేర్కొన్నారు. మిడిల్ ఈస్ట్‌లో శాంతిభద్రతలు నెలకొల్పేందుకు ట్రంప్ చేసిన ప్రయత్నాలను నెతన్యాహు ఆ లేఖలో ప్రశంసించారు. ట్రంప్ నాయకత్వం, న్యాయమైన లక్ష్యం కోసం చేస్తున్న ప్రయత్నాలు ఎంతో గొప్పవి. మధ్యప్రాచ్యంలో ఆయన శాంతిభద్రతలకు చేస్తున్న ప్రయత్నాలను ఇజ్రాయెలీయులకే కాకుండా పలువురు అభినందిస్తున్నారన్నారని నెతన్యాహు పేర్కొన్నారు.

చాలా కాలంగా తనను తాను శాంతి దూతగా అభివర్ణించుకుంటున్న ట్రంప్ తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నామినేషన్ చూసి సంబరపడ్డారు. ఈ సందర్భంగా నెతన్యాహుకు కృతజ్ఞతలు చెబుతూ, ఇది చాలా అర్థవంతమైనదని పేర్కొన్నారు. కాగా ఇప్పటివరకూ ముగ్గురు అమెరికా అధ్యక్షులు నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు. 1906లో థియోడర్ రూజ్‌వెల్ట్, 1919లో వుడ్రో విల్సన్, 2009లో బరాక్ ఒబామా ఈ పురస్కారాన్ని స్వీకరించారు.

# జపాన్, దక్షిణకొరియాపై 25 శాతం సుంకాలు

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజా బాంబు

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి టారిఫ్ రగడకు తెర తీశారు. జపాన్, దక్షిణ కొరియా ఉత్పత్తులపై 25 శాతం సుంకాలు విధించనున్నట్టు ప్రకటించారు. ఈ నిర్ణయం ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తుందని ట్రూత్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. అంతేగాక జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్‌కు ఈ మేరకు స్వయంగా లేఖలు కూడా రాశారు. ప్రతీకార సుంకాలకు దిగితే ఆ దేశాలపై టారిఫ్‌లు ఆ మేరకు పెరుగుతాయని అందులో ట్రంప్ హెచ్చరించారు! ఆ లేఖల స్క్రీన్‌షాట్లను ట్రూత్ సోషల్‌లో షేర్ చేశారు. జపాన్, దక్షిణకొరియాపై 25 శాతం టారిఫ్ నిజానికి చాలా తక్కువేనంటూ వాపోయారు. ''ఇవి తుది టారిఫ్‌లు కావు. మీ దేశంతో మా సంబంధాలను బట్టి అంతిమంగా పెరగవచ్చు, తగ్గనూ వచ్చు'' అన్నారు. టారిఫ్ పెంపుపై భారత్‌తో పాటు పలు ఇతర దేశాలకు కూడా ట్రంప్ లేఖాస్త్రాలు సంధిస్తున్నట్టు సమాచారం.

**మస్క్ కొత్త పార్టీ ప్రకటనపై ట్రంప్ ఎద్దేవా..**

న్యూయార్క్: 'అమెరికన్ పార్టీ' పేరిట కొత్త పార్టీ పెడతానన్న ఎలాన్ మస్క్ ప్రకటనను హాస్యాస్పదంగా ట్రంప్ సోమవారం అభివర్ణించారు. ''అమెరికాలో ఎన్నో ఏళ్లుగా రెండు పార్టీలతోనే రాజకీయ వ్యవస్థ నడుస్తోంది. ఇప్పుడు మూడో పార్టీని తీసుకురావడమంటే గందరగోళాన్ని సృష్టించడమే'' అని అన్నారు. తర్వాత తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లోనూ మస్క్‌ను విమర్శిస్తూ ట్రంప్ పోస్ట్‌లు పెట్టారు. ''కొన్ని వారాల క్రితం మా స్నేహ రైలుబండ్లు ఢీకొన్నాయి. ఇప్పుడు మస్క్ పూర్తిగా పట్టాలు తప్పారు. అమెరికాలో మూడో పార్టీ ఏదీ అద్భుతాలు చేయలేదన్న చేదు నిజం తెల్సికూడా మస్క్ కొత్త పార్టీ పెడతానంటున్నాడు. సక్రమంగా ఉన్న రాజకీయ వ్యవస్థను చిన్నాభిన్నం చేయడానికి తప్ప మూడోపార్టీ ఎందుకూ పనికిరాదు'' అని వ్యాఖ్యానించారు.



# కేంద్రం చేతికి ఎయిరిండియా ఘటన ప్రాథమిక నివేదిక

**భారత విమానయాన చరిత్రలో అత్యంత విషాద ఘటనపై ప్రాథమిక నివేదిక సిద్ధమైంది. అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం ప్రాథమిక నివేదిక కేంద్రానికి చేరింది. త్వరలో ఇందులోని వివరాలను ప్రజల కోసం బహిర్గతం చేసే అవకాశం ఉంది.**

**న్యూఢిల్లీ:** జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం సెకన్ల వ్యవధిలోనే నేలకూలి పేలిపోయింది. ప్రమాదంలో విమానంలో ఉన్నవాళ్లతో పాటు 270 మంది మరణించారు. ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేపట్టిన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో(AAIB) తన ప్రాథమిక నివేదికను కేంద్ర పౌర విమానయాన శాఖ, సంబంధిత అధికార వర్గాలకు అందజేసింది. దర్యాప్తు ప్రాథమిక దశలో ఇప్పటిదాకా సేకరించిన విషయాలను, దర్యాప్తు తాలుకా వివరాలను ఆ నివేదికలో పొందుపరిచినట్లు తెలుస్తోంది. అయితే.. ప్రాథమిక నివేదికలో ఏం ఉందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. విమాన ప్రమాదానికి కారణాలు



అందులో ఉన్నాయా? అనేది తెలియాల్సి ఉంది. ఈ వారం చివర్లో ఈ నివేదికను విడుదల చేసే అవకాశం ఉంది.

**ప్రమాదం వివరాలు:**

- తేదీ: జూన్ 12, 2025 మధ్యాహ్న సమయం
- విమాన నంబర్: AI171 (బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్)
- స్థలం: అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన వెంటనే, టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కూలిపోయింది
- మృతులు: 241 మంది ప్రయాణికులు, 31 మంది మెడికల్ విద్యార్థులు సహా మొత్తం 270 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు

**ప్రాథమిక నివేదికలో ముఖ్యాంశాలు?..**

- బ్లాక్‌బాక్స్ డేటా విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి విశ్లేషణ ప్రారంభించారు
- కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ మరియు ఫ్లైట్ డేటా రికార్డర్ ఆధారంగా ప్రమాదానికి గల కారణాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు
- పైలట్ మేడే కాల్లో "నో పవర్, నో థ్రస్ట్, గోయింగ్ డౌన్" అని చెప్పిన ఆడియో రికార్డు దొరికింది
- అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (AAIB) సిద్ధం చేసిన ప్రాథమిక నివేదికను కేంద్ర పౌర విమానయాన శాఖకు జూలై 8న అందజేసింది.

**తదుపరి దర్యాప్తు:**

AAIB నివేదికను ఆధారంగా తీసుకుని పూర్తి నివేదికను మూడు నెలల్లోగా సమర్పించాల్సిందిగా కేంద్రం ఆదేశించింది మరోవైపు ఎన్‌ఐఏ కూడా కుట్ర కోణంపై విచారణ ప్రారంభించింది



# రష్యా మంత్రి ఆత్మహత్య

**మాస్కో:** ఉక్రెయిన్ డ్రోన్ దాడుల కారణంగా గత వారం రాజధాని మాస్కోతోపాటు, సెయింట్ పీటర్స్‌బర్గ్ తదితర ప్రాంతాల్లోని విమానాశ్రయాల్లో వందలాది విమానాలు రద్దయ్యాయి. కొన్ని ఆలస్యంగా నడిచాయి. వేలాదిగా ప్రయాణికులు గంటలపాటు విమానాశ్రయాల్లో వేచి ఉండాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు పుతిన్ సోమవారం రవాణా శాఖ మంత్రి రొమాన్ స్టరొవోయ్(53)ను సస్పెండ్ చేశారు. డిప్యూటీ మంత్రి ఆండ్రీ నికిటిన్‌కు రవాణా శాఖ బాధ్యతలను తాత్కాలికంగా అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు కారణాలను మాత్రం వెల్లడించలేదు. ఇది జరిగిన కొద్ది గంటల్లోనే స్టరొవోయ్ తన నివాసంలో తుపాకీ గాయాలతో విగతజీవిగా కనిపించారు. ఆయన ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని భావిస్తున్నారు. 2024 మేలో రవాణా శాఖ మంత్రిగా స్టరొవోయ్ బాధ్యతలు చేపట్టారు.



# ఆ ట్యాగ్ వల్ల ఎవరికీ తగలనన్ని ఎదురుదెబ్బలు తగిలాయి: విజయ్

విజయ్ దేవరకొండ, గతంలో తన పేరు ముందు 'ది' ట్యాగ్‌ని ఉపయోగించిన తర్వాత, దానిని వివాదాస్పదంగా భావించి, అభిమానులకు తొలగించమని సూచించారు. దీనిపై తాజాగా ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పందించారు. ఆ ట్యాగ్ ఇతర హీరోలతో పాటు వారి అభిమానులకు ఎవరికీ ఇబ్బంది కలిగించకూడదని, తన పేరు ముందు 'ది' ఉపయోగించడం సరికాదనే నిర్ణయం తీసుకున్నట్లు విజయ్ దేవరకొండ పేర్కొన్నారు. లైగర్ సినిమా విడుదల సమయంలో ఆయన పేరు ముందు సౌత్ సెన్సేషన్ అని చేర్చారు. దీంతో విజయ్ దేవరకొండపై తీవ్రమైన ట్రోలింగ్ జరిగిందని ఇలా గుర్తుచేసుకున్నారు. 'లైగర్ సమయంలో నా పేరు ముందు ఒక ట్యాగ్‌లైన్ చేరుస్తున్నట్లు నా టీమ్ ఒత్తిడి చేసింది. నాకు ఆ ట్యాగ్ అక్కర్లేదు అంటూ వారికి చెప్పాను. దానిని చాలా కాలం పాటు వారితో ప్రతిఘటించాను. నా పేరుతోనే నాకు పేరు రావాలని మాత్రమే కోరుకున్నాను. కానీ మీడియాలో అప్పటికే సౌత్ సెన్సేషన్, రౌడీ స్టార్ వంటి ఇతర ట్యాగ్‌లైన్స్ నా పేరు ముందు చేరిపోయాయి.' అని ఆయన గుర్తు చేసుకున్నారు. అయితే, తన పేరు ముందు ఈ ట్యాగ్ లైన్స్ ఉండటం వల్ల కొందరికి ఇబ్బంది కలిగిందని అప్పుడే తొలగించాలని కోరినట్లు విజయ్ చెప్పారు. అయితే, తన పేరు ముందు 'ది' అని మాత్రమే ఉపయోగించాలని గతంలో ఆయన సూచించినట్లు గుర్తుచేసుకున్నారు. కానీ, అది కూడా వివాదాస్పదం కావడంతో దానిని కూడా తొలగించాలని అభిమానులకు సూచించినట్లు విజయ్ చెప్పారు. తన పేరు ముందు ఎలాంటి ట్యాగ్ చేర్చవద్దని తన అభిమానులను కోరినట్లు ఆయన గుర్తచేసుకున్నారు. తనను విజయ్ దేవరకొండ అని మాత్రమే పిలవమని కోరానన్నారు.

## ఏ హీరోలకు ఇలా జరగలేదు: విజయ్

తన పేరు ముందు ఎలాంటి ట్యాగ్స్ అవసరం లేదని విజయ్ దేవరకొండ తాజాగా ఇలా చెప్పారు. 'నా పేరుకు ముందు 'ది' అనే పదం జోడించబడినందున విపరీతమైన వ్యతిరేఖత వచ్చింది. అలా వివాదాస్పదం కావడంతో తొలగించాలని అభిమానులకు అప్పుడే చెప్పాను. కానీ, చాలామంది హీరోలకు తమ పేరుకు ముందు ట్యాగ్ లైన్స్ ఉన్నాయి. ఇలాంటి ట్యాగ్ వల్ల ఇతర ఏ హీరోలకు తగలనన్ని ఎదురుదెబ్బలు నాకు మాత్రమే తగిలాయి. ప్రస్తుతం చిత్రపరిశ్రమలో ఉన్న వారికి యూనివర్సల్ స్టార్ నుండి పీపుల్స్ స్టార్ వరకు ఏ పేరు అయినా ఉండవచ్చు తప్పు లేదు. నాకంటే చిన్నవారు, నాకంటే పెద్దవారు, నాకంటే ముందు అరంగేట్రం చేసినవారు ఇలా ప్రతి ఒక్కరికీ ఒక ట్యాగ్‌లైన్ ఉంటుంది. బహుశా నాకు మాత్రమే అలాంటివి లేవు. ఇలా మరెవరికీ ఎదురుదెబ్బ తగలకూడదు.' అని ఆయన అన్నారు.

# రఫ్ఫాడిం చేద్దాం అని చిరంజీవి ఫిక్స్? ఆగస్ట్ 22 నుంచే బీ రెడీ..



మెగాస్టార్ చిరంజీవి, లేడీ సూపర్‌స్టార్ నయనతార జంటగా, డైరెక్టర్ అనిల్ రావిపూడిదర్శకత్వంలో తెరకెక్కుతోన్న భారీ సినిమా కోసం మినిమం గ్యారెంటీ కామెడీఎమోషన్ మిక్స్‌కి ఫ్యాన్స్ ఇప్పటికే రెడీగా ఉన్నారు. ప్రస్తుతం "మెగా 157 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ రెండు షెడ్యూల్స్ పూర్తయింది. కానీ ఇంకా టైటిల్ పై క్లారిటీ రాలేదు. తాజాగా టాలీవుడ్ వర్గాల సమాచారం మేరకు, అనిల్ రావిపూడి సినిమా ప్రచారానికి భారీ ప్లాన్ వేశారని, అంచెలంచెలుగా ప్రమోట్ చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయంటున్నారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు అయిన ఆగస్టు 22నుంచి ఈ సినిమా ప్రచారాన్ని భారీగా ప్రారంభించాలని అనిల్ రావిపూడి భావిస్తున్నారని తెలిసింది. అదే రోజు టైటిల్‌తో పాటు ఫస్ట్ గ్లింప్స్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అనిల్ రావిపూడి మాట్లాడుతూ "ఈ సినిమా భార్యాభర్తల రిలేషన్‌పై ఆధారంగా ఉంటుంది. దీనిలో 70 శాతం కామెడీ, 30 శాతం ఎమోషనల్ డ్రామా ఉంటుంది. చిరంజీవిని ఇటీవలి కాలంలో ఎవరూ చూపించని కొత్త లుక్‌లో ప్రజెంట్ చేస్తున్నాం" అని చెప్పారు. ఈ నేపథ్యంలో మెగా అభిమానుల అంచనాలు మరీ పెరిగిపోయాయి వాళ్ళు "గ్యాంగ్ లీడర్", "ఘరానా మొగుడు", "రౌడీ అల్లుడు" స్టైల్ ఎంటర్‌టైన్మెంట్ ని వీరిద్దరి కాంబో నుంచీ ఆశిస్తూన్నారు. ఇంతకీ ఈ సినిమాకి "రఫ్ఫాడించేద్దాం" అనే టైటిల్‌ను ఖరారు చేస్తారా? ఈ పదాన్ని సినిమా టీం తరచూ ప్రచారంలో ఉపయోగిస్తున్న నేపథ్యంలో అదే టైటిల్ అయ్యే అవకాశముందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇంకా ఒక ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఏంటంటే, విక్టరీ వెంకటేశ్ కూడా ఈ సినిమాలో స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారట. ఇటీవల వెంకీ చేసిన "సంక్రాంతికి వస్తున్నాం" సినిమాలోని పాత్రనే ఈ సినిమాలో కొనసాగించబోతున్నట్టు టాక్. రెండు సినిమాలను కలుపుతూ కొన్ని కీలక సీన్లు ఉండబోతున్నాయని సమాచారం. ఇదిలా ఉండగా, ఈ చిత్రాన్ని వచ్చే సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. ప్రచారాన్ని మూడున్నర నెలల ముందే మొదలుపెట్టి, అంచనాలను మరో లెవల్‌కు తీసుకెళ్లాలని అనిల్ రావిపూడి బృందం భావిస్తోంది. మెగాస్టార్ మాస్ మ్యాజిక్‌తో, అనిల్ కామెడీ కట్‌తో ఈ చిత్రం ఇంకెన్ని సర్ప్రైజులు ఇవ్వబోతోందో వేచి చూడాల్సిందే!



# అల్లు అర్జున్ అట్లీ సినిమాకు విలన్‌గా ఆస్కార్ నటుడు

అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రంలోకి హాలీవుడ్ హీరో ఎంట్రీ ఇస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు సోషల్‌మీడియాలో హ్యాష్‌ట్యాగ్స్‌తో పాటు ఫోటోలు వైరల్ కావడంతో ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. తెలుగు సినిమా ఇప్పుడు బాలీవుడ్‌ను దాటి అంతర్జాతీయ రేంజ్‌కు చేరిపోయింది. దీంతో హాలీవుడ్ టాప్ నటులను కూడా మన సినిమాల్లో భాగం చేసుకుంటున్నారు. తాజాగా AA22 ప్రాజెక్ట్ నుంచి ఒక వార్త వైరల్ అవుతుంది. సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ అత్యంత భారీ బడ్జెట్‌తో అల్లు అర్జున్ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా గ్రాఫిక్స్ పనుల కోసం ప్రముఖ హాలీవుడ్ సంస్థ పనిచేస్తుంది. ఇప్పుడు ఈ మూవీలో విలన్‌గా హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్ నటించబోతున్నట్లు తెలుస్తోంది. ఇదే వార్త నిజమైతే ఈ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు రీచ్ కావడం ఖాయం అని చెప్పవచ్చు. భారతీయ సినీ అభిమానులకు సుపరిచితుడైన విల్ స్మిత్ ఉత్తమ నటుడిగా అస్కార్ అవార్డ్ కూడా అందుకున్నారు. ఆయన గతంలో భారతీయ చిత్రం 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2' (హిందీ)లో అతిథిగా సందడి చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తెలుగు సినిమాలో ఏకంగా విలన్‌గా నటించబోతున్నారని తెలుస్తోంది. ఇప్పటికీ ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి కావచ్చాయని సమాచారం. త్వరలో షూటింగ్‌కు యూనిట్ సన్నద్ధం కానుంది. ఈ క్రమంలో తొలి షెడ్యూల్‌ను ముంబయిలో ప్లాన్ చేశారని టాక్ ఉంది. సుమారు మూడు నెలల పాటు అక్కడే షూటింగ్ జరుగుతుందని సమాచారం. ఈ షెడ్యూల్ తర్వాత వీఎఫ్ఎక్స్ పనులను ప్రారంభిస్తారని తెలుస్తోంది. బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తుంది. పునర్జన్మల కాన్సెప్ట్‌తో సైన్స్‌ఫిక్షన్ సినిమాగా నిర్మించనున్నారని ప్రచారం జరుగుతోంది.



# రవితేజ ఫ్యామిలీ నుంచి మరో హీరో.. ఫస్ట్ లుక్ అదిరిపోయింది

హీరో రవితేజ సోదరుడు, నటుడు రఘు కుమారుడు మాధవ్ హీరోగా నటిస్తున్న చిత్రానికి 'మారెమ్మ' అనే టైటిల్ ఖరారు చేశారు. మంచాల నాగరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో దీపా బాలు కథానాయిక. మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి 'మారెమ్మ' టైటిల్ ప్రకటించి, ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. "పవర్‌ఫుల్ రూరల్ గ్రామీణ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న చిత్రం 'మారెమ్మ'. మాధవ్‌ను ఫెరోషియస్ రగ్డ్ లుక్‌లో ప్రజెంట్ చేస్తున్నారు నాగరాజ్. ఈ పాత్ర కోసం ఆయన పూర్తిగా మేకోవర్ అయ్యారు" అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఉమేష్ విలాసాగరం, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కుశాల్ రెడ్డి కందాలా, కెమెరా: ప్రశాంత్ అంకిరెడ్డి, సంగీతం: ప్రశాంత్ ఆర్ విహారి.

# పూరి సేతుపతి ఆరంభం




విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందుతున్న 'పూరి సేతుపతి' (వర్కింగ్ టైటిల్) సినిమా చిత్రీకరణ ప్రారంభమైంది. సంయుక్త హీరోయిన్‌గా, టబు, విజయ్ కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చార్మీ కౌర్ సమర్పణలో పూరి జగన్నాథ్, జేబీ నారాయణరావు కొండ్రోళ్ల ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కాగా సోమవారం నుంచి హైదరాబాద్‌లో 'పూరి సేతుపతి' రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైందని ప్రకటించారు మేకర్స్. 'విజయ్ సేతుపతి, సంయుక్తలతో పాటు ఇతర కీలక తారాగణం పాల్గొంటున్న ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. ఇందుకోసం భారీ సెట్ వేశాం. ఎలాంటి బ్రేక్స్ లేకుండా షూటింగ్ శరవేగంగా జరిగేలా ప్లాన్ చేశాం. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తాం" అని యూనిట్ పేర్కొంది.

# ఆ పాత్ర చేయడం నా అదృష్టం

## మాళవికా మనోజ్



"గతంలో నేను నటించిన సినిమాల్లో సాధారణంగా ఉండే పల్లెటూరి అమ్మాయి పాత్రలు చేశాను. అయితే 'ఓ భామ అయ్యో రామ' చిత్రంలో ఎంతో మోడ్రన్ గా, హైపర్‌గా, ఆటిట్యూడ్‌తో ఉండే సత్యభామ పాత్రలో నటించా.. ఇలాంటి పాత్ర చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని మాళవికా మనోజ్‌తెలిపారు. సుహాస్, మాళవికా మనోజ్ జంటగా రామ్ గోధల దర్శకత్వం వహించిన చిత్రం 'ఓ భామ అయ్యో రామ'. హరీష్ నల్ల నిర్మించిన ఈ సినిమా ఈ నెల 11న విడుదలవుతోంది. ఈ సందర్భంగా మాళవికా మనోజ్ మాట్లాడుతూ–"నేను తమిళంలో నటించిన 'జో'లో నా నటన నచ్చడంతో 'ఓ భామ అయ్యో రామ'కి ఎంపిక చేశారు రామ్ గోధల. నాకు తెలుగు రాకపోయినా.. భావం అర్థం చేసుకుని సత్యభామ పాత్ర చేశాను. సుహాస్ సినిమా కోసం చాలా కష్టపడతాడు. హరీష్‌గారు ఎక్కడా రాజీ పడకుండా ఖర్చు పెట్టారు. రధన్‌గారు మంచి పాటలిచ్చారు. భాషతో సంబంధం లేకుండా ఈ పాటలు అందరికి నచ్చాయి. ఈ సినిమాలో హరీష్ శంకర్, మారుతిగార్లతో నటించడం సంతోషంగా ఉంది. నాకు చాలా అవకాశాలు వస్తున్నాయి. కానీ, నచ్చిన కథలు మాత్రమే చేస్తున్నాను. గ్లామరస్ రోల్స్ చేయాలా? వద్దా? అనే నిబంధన నాకు లేదు. కథ నచ్చితే చేస్తాను" అన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com